క్లుప్తంగా

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోంపేట: మండలంలోని బారువ, గొల్లగండి, పలాసపురం పంచాయతీల పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొర్లాం 33/11 సబ్ స్టేషన్, 11 కె.వి ఉద్దానం ప్రాజెక్టు, 33/11 కె.వి సోంపేట సబ్‌స్టేషన్, 11 కె.వి బారువ ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు నరికివేత, ఇతర నిర్వహణ పనుల నేపథ్యంలో సరఫరా ఉండదని పేర్కొన్నారు. బెంకిలి, జింకిభద్ర పరిధిలోని వ్యవసాయ విద్యుత్ బోర్లకు సైతం సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

- వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ జి.ప్రసాద్, ఏఈఈ ఎల్.యోగి ఒక ప్రకటనలో తెలిపారు.
- కంచిలి: కంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 14న ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కత్తివరం, పెద్దశ్రీరాంపురం, చిన్న శ్రీరాంపురం, పులకపుట్టుగ, బంజిరి నారాయణపురం, బలియాపుట్టుగ, ఎస్.ఎం.పురం, పాత్రపడ, పెద్ద పాత్రపడ, ఎస్.ఆర్.సి.పురం, అంపురం, నారాయణపురం తదితర గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.
- కాశీబుగ్గ: నెమలికొండ ఫీడర్ ఏరియా పరిధిలో నిర్వహణ పనుల నేపథ్యంలో సున్నాడ, లొద్దబద్ర, కొత్తవూరు, తర్లాకోట, రెంటికోట, నెమలినారాయణపురం తదితర గ్రామాల్లో ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈఈ తెలిపారు.

సంక్షేమానికే ఓటు వేయండి



కంచిలి: పెద్దకొజ్జిరియాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, నాయకులు



టెక్కలి: బొరిగిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటబొమ్మాళి: కిష్టుపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

టెక్కలి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం టెక్కలి మండలం మేఘవరం, బొరిగిపేట గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

- కంచిలి: వైఎస్సార్ సీపీ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి జరిగిందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. పెద్దకొజ్జిరియా, చిన్నకొజ్జిరియా పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌లకు చెరో ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు పొందల ఢిల్లీరావు, గొనప సీతారాం, ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, కొణపల సురేష్, లడ్డుకేశవ పాత్రో, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.
- కోటబొమ్మాళి: టెక్కలిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు కోరారు. శుక్రవారం కిష్టుపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, సర్పంచ్ బొడ్డు వెంకటరమణ, ఎంపీటీసీలు బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

టెక్కలి: లింగాలవలస, రావివలస సచివాలయాల పరిధిలో వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేసి పత్రాలను అధికారులకు అందజేశారు.

- ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కీర్తిపురం, కొళిగాం, డొంకూరుకు చెందిన 42 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసి ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్‌కు పత్రాలను అందజేశారు.
- ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలో 17 మంది వార్డు వలంటీర్లు రాజీనామాలు చేసి కమిషనర్ ఎస్.రమేష్‌కు పత్రాలు అందజేశారు.
- కంచిలి: మకరాంపురం గ్రామానికి చెందిన 18 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీఓ వి.నీరజకు అందజేశారు.
- సోంపేట: జింకిభద్రలో 14 మంది, బెంకిలిలో 8 మంది, బేసి రామచంద్రాపురంలో 22 మంది, సోంపేటలో 97 మంది వలంటీర్లు రాజీనామాలు చేసి పత్రాలను ఎంపీడీఓ కె.రామారావుకు అందజేశారు.
- కవిటి: బెజ్జిపుట్టుగ సచివాలయ వలంటీర్లు రాజీనామా చేసి సచివాలయ కార్యదర్శికి పత్రాలను అందించారు.

వికసించిన విద్యా కుసుమాలు

- ఇంటర్ ఫలితాల్లో రాణించిన విద్యార్థులు
- అభినందనలు తెలిపిన అధ్యాపకులు, గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు సత్తాచాటారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు కనబరిచారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన వారు అత్యధిక మార్కులతో మెరిశారు. వజ్రపుకొత్తూరు మండలం తామాడపేటకు చెందిన తామాడ ఇందు బైపీసీలో (980/1000)లు సాధించింది.

- కంచిలి: మండల కేంద్రం కంచిలికి చెందిన దిన పత్రిక పేపర్‌బాయ్ సాయి గణేష్ ఎంపీసీలో 462 మార్కులు సాధించాడు. తండ్రి చిన్నప్పుడు అనారోగ్యంతో మృతిచెందగా, తల్లి లక్ష్మి కూలీ పనులు చేస్తూ చదివిస్తోంది.
- సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు తెలిపారు. సెకెండియర్ ఎంపీసీలో సీరపు కార్తీక్ 959, ఫస్టియర్ బైపీసీలో కె.సాహితీ 413 మార్కులు సాధించారని చెప్పారు..
- ఇచ్ఛాపురం రూరల్: ఇంటర్ ఫలితాల్లో ఎం.తోటూరుకు చెందిన ఆదిత్యా జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ సత్తా చాటారు. కొంతాల విద్యారెడ్డి, నెయ్యిల భవ్యశ్రీ, దక్కత శైలజ, రామిశెట్టి మేఘన ఫస్టియర్ ఎంపీసీలో 464 మార్కులు, నెయ్యిల చాందిని, కొండేరపు మౌనిక సెకెండియర్ బైపీసీలో 984 మార్కులు సాధించారు.
- టెక్కలి: టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ సెకండియర్ ఫలితాల్లో మనోజ్‌కుమార్ గౌడో(948), ఫస్టియర్ ఎంపీసీలో దలింబో నాయకో (441), బైపీసీలో పడాల హేమమాలిని (413), హెచ్ఈసీలో సవర ప్రదీప్ (454), సీఈసీలో కిల్లాన మేరి (448), ఎంఎల్‌టీలో నాగేశ్వరి రోస్మిత బెహరా (981)మార్కులు సాధించారు. విశ్వజ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థులు బమ్మిడి చంద్రశేఖర్ 464, నెల్లిపర్తి భరత్‌కుమార్ 989 మార్కులను ఎంపీసీ విభాగంలో సాధించారు.
- ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు), ఆదర్శపాఠశాలలకు చెందిన వి.అంజలి(958, బైపీసీ), దల్లి హేమంత్ కుమార్(952, ఎంపీసీ), స్వర్ణభారతి జూనియర్ కాలేజీకి చెందిన ఎస్.రాధారెడ్డి(973 ఎంపీసీ) మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ప్రభుత్వ కళాశాలకు చెందిన పాక బిందురెడ్డి(457 ఎంపీసీ), స్వర్ణభారతికి చెందిన అన్వేష‌త్రిపాఠి(458 ఎంపీసీ) టాపర్లుగా నిలిచారు.
- కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శ్రీవిద్యావాహిని జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పల్లి ప్రవల్లిక ఎంపీసీలో 463, సెకెండియర్‌లో మౌనిక 985 సాధించినట్లు కరస్పాండెంట్ పైల తిరుమలరావు తెలిపారు.
- వజ్రపుకొత్తూరు: గోవిందపురం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కె. రమేష్ పట్నాయక్ తెలిపారు.
- కవిటి: రాజపురం ఏపీమోడల్ స్కూల్, కొత్తపాలెంలోని కేజీబీవీ పాఠశాలలకు చెందిన బాలబాలికలు సత్తాచాటారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఎంపీసీలో కే.రేష్మ 867, బైపీసీలో రుతి 940 మార్కులతో సత్తాచాటారు. కొత్తపాలెం కేజీబీవీలో సీఈసీ గ్రూప్‌లో బి.నీలవేణి 948 మార్కులతో సత్తాచాటింది. విద్యార్థులను, సిబ్బందిని ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు, స్పెషల్‌ఆఫీసర్ పి.లక్ష్మీదేవి అభినందించారు.
- కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ప్రభుత్వ కాలేజీకి చెందిన దుండంగి కుమార్ ఎంపీసీలో 965, సంగారు ప్రమీళ సీఈసీలో 943 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంతోషిణి తెలిపారు.
- కంచిలి: మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో 64 మందికిగాను 50 మంది ఉత్తీర్ణులై 78.12శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్ తెలిపారు. జాడుపూడి కేజీబీవీలో ఫస్టియర్‌లో 76 శాతం, సెకెండియర్‌లో 93శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ బి.రజనీకుమారి తెలిపారు. కంచిలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులంలో ఫస్టియర్‌లో 60.5 శాతం, సెకెండియర్‌లో 72 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బమ్మిడి అప్పారావు తెలిపారు. కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 64శాతం, సెకెండియర్‌లో 56 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ యు.జగదీష్ తెలిపారు.
- సోంపేట: సోంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆట్ల వర్ధిని ఎంపీసీలో 458, బూరగాపు మౌనిక బైపీసీలో 440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ చిన్నాజీ వర్మ తెలిపారు. బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాల సీఈసీ విద్యార్థి కొండ మీనాక్షి 478 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ ఆర్.జి మహేష్ తెలిపారు. శ్రీకుమార్ ప్రైవేటు కళాశాలకు చెందిన ఇరోతు సాయిగణేష్ ఎంపీసీలో 462లు సాధించారు. సంస్కారభారతి కళాశాల విద్యార్థి బి.రాహుల్ ఎంపీసీలో 460, బైపీసీలో బి.కృతి 414 మార్కులు సాధించడంతో కరస్పాండెంట్ ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, చైర్మన్ ఎన్ని దేవరాజు అభినందించారు. .
- నందిగాం: నందిగాం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫస్టియర్‌లో 79, సెకెండియర్‌లో 80 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకులానికి చెందిన మొదటి ఏడాది సీఈసీ విద్యార్థిని పి.భవానీ 416 సాధించింది.
- కాశీబుగ్గ: హరిపురంలోని శాతవాహన జూనియర్ కళాశాల విద్యార్థిని తామాడ హాసిని సెకెండియర్‌లో 980 మార్కులు, లైశెట్టి అశ్విని ఫస్టియర్‌లో 451 మార్కులు సాధించింది. 400 మార్కులు దాటిన వారు 13 మంది, ద్వితీయ సంవత్సరంలో ఫలితాల్లో 900 మార్కులు దాటిన వారు 14 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.
- కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకెండియర్ బైపీసీ విద్యార్థిని నిహారిక 982, ఎంపీసీ విద్యార్థిని బెహరా గాయత్రి 920, ఫస్టియర్ హెచ్ఈసీ విద్యార్థిని రేణుక 459 మార్కులతో సత్తాచాటారు.